క్లుప్తంగా

టీడీపీని బలోపేతం చేయాలి



ఖలీల్‌వాడి: నగరంలో టీడీపీని బలోపేతం చేసి, పూర్వవైభవం తీసుకురావడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ అర్బన్ కన్వీనర్ అంబికా సత్యనారయణ అన్నారు. నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో శనివారం నిజామాబాద్ అర్బన్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ సంఘాలు ఏర్పాటు చేసి సమస్యలపై ప్రజలల్లోకి వెళ్లాలన్నారు. పాఠశాల, కాలేజీలలో సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు ఎండీ రఫీక్‌ఖాన్, మల్లారెడ్డి, కోయేడి నర్సింలుగౌడ్, లవంగ రాజు, నవాతే నర్సయ్య, గంగోని రాజేశ్వర్, లక్ష్మీయాదవ్, విజయ, సలీం, సర్వరాజ్, జాఫర్, రాజేశ్వర్, గణేష్ తదితరులు ఉన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శనివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు క్రీడాపోటీలను ఏర్పాటు చేశారు. ఏఆర్ అసిస్టెంట్ డీసీపీ గిరిరాజ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ కార్యక్రమానికి హాజరై, పోటీలను ప్రారంభించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శేఖర్, ఆర్గనైజర్లు జెట్టి గోవిందరాజు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

'నిశిత'లో జాబ్‌మేళా

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నిశిత డిగ్రీ కళాశాల(అటానమస్)లో శనివారం 24(7) ఏఐ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ (జాబ్ మేళా) నిర్వహించారు. మేళాలో తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొనగా, పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. కళాశాల చైర్మన్ నిఖిల్, కోఆర్డినేటర్ రాజు, డైరెక్టర్ డా ఓ ఎం షేక్, ప్రిన్సిపాల్ స్వప్న, వైస్ ప్రిన్సిపాల్ రఘువీర్, స్వరాజ్, కంపెనీ సిబ్బంది నరేందర్‌గౌడ్, నవీన్, ప్రియాంక, హర్ష, నాంది ఫౌండేషన్ సభ్యులు స్వాతి, ప్రవీణ్, టాస్క్ రఘుతేజ, హనుమంతు పాల్గొన్నారు.

గిరిరాజ్ కళాశాలలో..

నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాలో 22 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. టాస్క్ ఆధ్వర్యంలో సర్వీస్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు యూజీ, పీజీ విద్యార్థులకు ఆన్‌లైన్ టెస్టు, ఇంటర్వ్యూలు నిర్వహించి, అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

న్యాల్‌కల్‌లో వైద్య శిబిరం



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్ గ్రామంలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఫోర్ట్ సిటీ, మెడికవర్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈసందర్భంగా గుండె సంబంధిత, కాళ్లు, కీళ్లు, జ్వరం, బీపీ, షుగర్, తదితర వ్యాధులకు సంబంధించిన రోగులను వైద్యులు పరీక్షించారు. మందులు ఉచితంగా అందజేశారు. సర్పంచ్ గంగాప్రసాద్, ఉపసర్పంచ్ సతీష్ రావు, క్లబ్ సభ్యులు వీరేశం, కిషన్ రావు, నాగేశ్వరరావు, రవీంద్ర కుమార్‌గుప్తా, కృష్ణమూర్తి, సాయిరాజ్, రవీంద్రనాథ్ ఠాగూర్, శివరాజం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



సిరికొండ: మండలంలోని తుంపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని మాట్లాడుతూ.. కిశోర బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం గురించి తెలిపారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు.

మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దు

మాక్లూర్: మద్యం తాగి వాహనాలు నడుపొద్దని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సై సుధీర్‌రావు అధ్యక్షతన శనివారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఏసీపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.

కేంద్ర పథకాలను వినియోగించుకోవాలి

- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్
- వికసిత్ భారత్ క్యాలెండర్ ఆవిష్కరణ



మైలారంలో మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

ధర్పల్లి: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఫుడ్ సేఫ్టీ, స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సీఈవో కమల్ వర్ధన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా వారు వికసిత్ భారత్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ఆయుష్మాన్ భారత్ కార్డుల పైన కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఫోటోను పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఆయుష్మాన్ భారత్‌కార్డులను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ కాకుండా చేసి లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఫోటో మార్పిడి పర్మిషన్ వచ్చేంతవరకు పాత పద్ధతిలోనే ఆయుష్మాన్ భారత్ కార్డులను జారీ చేయాలని కోరారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తలేరని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలు తప్ప తెలంగాణలో ఏ గ్యారంటీలు అమలవుతాలేవని ఎద్దేవా చేశారు. అనంతరం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పథకాల లబ్ధిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్, ఎంపీడీవో లక్ష్మణ్, ఏవో ప్రవీణ్‌కుమార్, ఐకేపీ ఏపీఎం సునీత, సర్పంచ్ రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో 'స్వచ్ఛ తీర్థ అభియాన్'



కలిగోట్‌లో పుట్ట శివాలయన్ని శుద్ధి చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి



సిరికొండ మండల కేంద్రంలో..

సిరికొండ/నిజామాబాద్ రూరల్(జక్రాన్‌పల్లి): అయోధ్యలో బాల రాముడి ప్రతిష్ఠాపన వేడుకల సందర్భంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో శనివారం స్వచ్ఛ తీర్థ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి జక్రాన్‌పల్లి మండలం కలిగోట్ గ్రామంలోని పుట్ట శివాలయంలో 'శుద్ధి' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అయోధ్య రామ మందిరం పునర్నిర్మాణం కోసం ఎంతోమంది కరసేవకులు, హిందువులు తమ ప్రాణాలను కోల్పోయారని గుర్తుచేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం శుభసందర్భంగా, ఐక్యత, భక్తి శ్రేయస్సు యొక్క కొత్త శకంలోకి అడు గు పెడదాం అని ప్రజలకు సూచించారు. అయోధ్యలో జరిగే రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠకు ముందు ఆలయాలను శుభ్రం చేయాలంటూ ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో పార్టీ శ్రేణులు, హిందువులు కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. అలాగే సిరికొండలోని పెద్ద హనుమాన్ మందిరంలో స్థానిక యువకులు శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమన్న, నాయకులు పద్మరెడ్డి, కిషన్ నాయక్, సందీప్, నాయిడి రాజన్న, శ్రీనివాస్ గౌడ్, యువకులు శ్రావణ్‌రెడ్డి, గోపి, మారుతి, కిరణ్, రూపేష్, అజయ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మాంసం విక్రయ దుకాణాలు మూసి ఉంచాలి



కమిషనర్ మకరందుకు అక్షింతలు అందజేస్తున్న వీహెచ్‌పీ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: నగరంలో ఈనెల 22న మాంసం విక్రయ దుకాణాలు మూసి ఉంచేలా చూడాలని వీహెచ్‌పీ (విశ్వహిందూ పరిషత్) నాయకులు మున్సిపల్ కమిషనర్ మంద మకరందును కోరారు. నగరంలోని కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం వారు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి, అయోధ్య అక్షింతలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 22న అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా దేశంలో పండుగ వాతావరణంలో ఉంటుందన్నారు. ఈక్రమంలో నగరంలో మాంసాహార విక్రయాలు చేసే షాపులను మూసిఉంచేలా చూడాలని కోరారు. సంస్థ ప్రతినిధులు ధాత్రిక రమేష్, శ్రీనివాస్, రాంప్రసాద్ చటర్జీ, శ్రీధర్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని రక్షించాలి



మొక్కలు నాటుతున్న అధికారులు

సిరికొండ: విద్యార్థి దశ నుంచే మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సిరికొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వినయ్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని సత్యశోధక్ నేషనల్ గ్రీన్ కోర్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం 'పర్యావరణం – పచ్చదనం అడవుల సంరక్షణ' పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి సిరికొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వినయ్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జీవకోటి మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ప్ర దానమని, అడవులను సహజవనరులను కాపాడి జీవావరణం, వాతవరణ సమతుల్యతను పెంపొందించాలన్నారు. అలాగే వివిధ అంశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య, డీఆర్‌వో గంగారం పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ నర్సింహస్వామికి ఎమ్మెల్యే పూజలు



నిజామాబాద్‌రూరల్(జక్రాన్‌పల్లి): జక్రాన్‌పల్లి మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో గల శ్రీలక్ష్మీనర్సింహస్వామి వారిని శనివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సతీసమేతంగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా వారికి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు స్వామివారి చిత్రపటంను బహూకరించారు. కాంగ్రెస్ నాయకులు గోర్త రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

■ వైభవంగా శ్రీవారికి పల్లకీసేవ



నిజామాబాద్ సిటీ: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో శనివారం రాత్రి స్వామివారికి పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా పల్లకీలో వేంకటేశ్వర స్వామి, లక్ష్మీదేవి, గోదాదేవి ఉత్సవ విగ్రహాలను ఉంచి వాటికి ఆలయ అర్చకుడు నాగరాజు ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. భక్తులు వేంకటేశ్వర పారాయణం ఆలపించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

బడా రాంమందిర్ మఠ్ భూముల పరిశీలన



బాడ్సిలో భూములను పరిశీలిస్తున్న అధికారులు

నిజామాబాద్ సిటీ/మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ బ్రహ్మపురి బడా రాంమందిర్ మఠ్(గాజులపేట్)కు సంబంధించిన భూముల పరిశీలన దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం రెండోరోజు కొనసాగింది. మోపాల్ మండలంలోని మోపాల్, బాడ్సి, మంచిప్ప, ముదక్‌పల్లి సహా వివిధ గ్రామాలల్లో మఠంకు సంబంధించిన పంట భూములను దేవాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్లు తాడిపత్రి ప్రశాంత్ కుమార్, కొండుక గంగాధర్ పరిశీలించారు. ఇందులో కొందరూ కౌలుదారులు కౌలు డబ్బులను చెల్లిస్తుండగా, మరి కొందరి వివరాలు తెలియరాలేదని ఈవో వేణు తెలిపారు. అలాగే మంచిప్ప గ్రామంలో సర్వే నం. 444లో గల 2.02 గుంటల భూమి ఉండగా, ఇందులో 2 గుంటల భూమిలో మఠాధిపతి కల్యాణ్ స్వామి సమయంలో ఒకరు ఖరీదు చేసి అందులో నివాస గృహం ఏర్పరచుకున్నట్లు తెలిపారు. మఠానికి చెందిన భూములను కౌలుకు సాగుచేస్తున్న వారి నుంచి కౌలు డబ్బులను పూర్తిగా రికవరీ చేయనున్నట్లు వేణు తెలిపారు.

వైస్‌చైర్మన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించాలి



నిజాంసాగర్ కెనాల్‌పై ధర్నా చేస్తున్న ముస్లిం ఐక్యవేదిక సభ్యులు

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఉన్న షేక్ మున్నుకు ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించాలని ముస్లిం ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆర్మూర్ పట్టణంలోని నిజాంసాగర్ కెనాల్‌పై ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో చైర్మన్ వ్యవస్థ లేకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. అవిశ్వాస తీర్మానం చేసి 16 రోజులు అవుతున్నదని, చైర్మన్ లేని పక్షంలో వైస్ చైర్మన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలను కలెక్టర్ అప్పగించాలన్నారు. వైస్ చైర్మన్ మున్ను ముస్లిం అనే ఒకే కారణంతో ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వడం లేదని తమకు తెలిసిందన్నారు. మూడు రోజుల్లో మున్నుకు ఇన్‌చార్జి చైర్మన్‌గా బాధ్యతలు ఇవ్వనిపక్షంలో రానున్న రోజుల్లో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక సభ్యులు, మైనార్టీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సంక్షిప్తం

క్రీడాకారులకు అభినందన



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మిట్టాపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని మెండె శ్రీతిక జాతీయస్థాయి స్కూల్‌గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు హెచ్‌ఎం సుశీల్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా శనివారం పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించడంతో పాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను హెచ్‌ఎం సుశీల్‌కుమార్, పీఈటీ మర్కంటి గంగామోహన్, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి పోటీల్లో బాలుర విభాగంలో విద్యార్థి మణితేజ కాంస్య పతకం అందుకున్నట్లు తెలిపారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) ఉన్నత పాఠశాలలో శనివారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా మాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో మండలస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో సుద్దపల్లి హైస్కూల్ విద్యార్థినులు ప్రతిభ చూపారు. ఈసందర్భంగా విద్యార్థులు యోగిత, షైఖాలను హెచ్‌ఎం గోసికొండ నరేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్థికసాయం అందజేత



ఇందల్వాయి: మండల కేంద్రానికి చెందిన కుమ్మరి రాజేశ్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి మృతుడి మిత్రులు, యువకులు శనివారం రూ.61,500లు ఆర్థిక సాయాన్ని అందించారు.

అనాథ శవానికి అంత్యక్రియలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఇటీవల ఓ అనాథ అనారోగ్యానికి గురికాగా, చికిత్స పొందుతూ మృతిచెందారు. దీంతో శనివారం అనాథ మృతదేహానికి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సభ్యులు బాబా సహాన్ పహాడ్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయి బాబు, జమాతే ఇస్లామ్ హింద్, ముంమేట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సంస్థల ప్రతినిధులు సజ్జాద్, మహ్మద్ జాహీర్, హష్వా, మన్నాన్, షేక్ హుస్సేన్, హలీమ్, మద్ది గంగాధర్, కాసుల సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ విశాల్‌కు సన్మానం



నిజామాబాద్‌నాగారం: కేరళ రాష్ట్రంలోని కొచ్చిలో ఇండియన్ సైకాట్రిక్ సొసైటీ 75వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన పరిశోధనలు గురించి చర్చించారు. ఈ జాతీయ మహాసభలకు జిల్లాకు చెందిన ప్రొఫెసర్, న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ విశాల్ ఆకుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ నిర్వాహకులు విశాల్ బృందంను సన్మానించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థికి..



ఖలీల్‌వాడి: హైదరాబాద్‌లో శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను జిల్లా మైనార్టీ నేతలు సయ్యద్ కై సర్, నరేందర్‌సింగ్ కలిసి, సన్మానం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించినందున సోనియాగాంధీ, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జనఖర్గే, రాహుల్‌గాంధీలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నాగారం 300 క్వాటర్స్‌లోగల జీపీఎస్ జెండా గల్లి పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఇన్నోవేటివ్ స్కూల్ బ్యాగులను హెచ్‌ఎం రామచందర్, ఉపాధ్యాయులు మంజుల, నరేష్, కవిత, శ్రీనివాస్, శైలజ అందించారు. బ్యాగులను ఓఎన్జీసీ సౌజన్యంతో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆధ్వర్యంలో ఐఐటీ కాన్పూర్ ఇంజనీరింగ్ విద్యార్థులు తయారు చేశారన్నారు.

హరికథ గానం



నిజామాబాద్ సిటీ: హైదరాబాద్‌లోని కుషాయిగూడ పద్మావతి వేంటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జిల్లాకు చెందిన చిరంజీవాచార్యులు సీతా స్వయంవరం, హరికథ గానం చేశారు. దేవాదాయ శాఖ, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయనను నిర్వాహకులు సన్మానించారు. ఆలయ ఈవో వీరేశం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



బోర్గాం(పి)లో బీఎల్‌వోల వద్ద వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్

మోపాల్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలో శనివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్ బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్‌లోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, బీఎల్‌వోల వద్ద వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీటీ మునీరుద్దీన్ న్యాల్‌కల్, కులాస్‌పూర్, సిర్‌పూర్, తదితర గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఆదివారం కూడా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతుందని, 18 ఏళ్లు నిండిన యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తహసీల్దార్ ఖాజా ఖుద్బుద్దీన్ తెలిపారు. నగరశివారులోని బోర్గాం(పి) సహా 43 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఫారం–6 కోసం 59 దరఖాస్తులు, ఫారం–8 కోసం 5 దరఖాస్తులు వచ్చాయి.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ఆర్మూర్‌టౌన్: యువకులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని విభాగ్ సంఘటనమంత్రి రాజశేఖర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడమైదానంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడా సమ్మేళనం నిర్వహిస్తున్నారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, ఏబీవీపీ నాయకులు వెంకటకృష్ణ, సునీల్, సుహాస్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రామ భక్తుల పాదయాత్ర

బాల్కొండ: ముప్కాల్‌కు చెందిన రామభక్తులు శనివారం రాత్రి బాల్కొండ మండలం కిసాన్‌నగర్ రామాలయానికి పాదయాత్రగా వెళ్లారు. అయోధ్యలో శ్రీరామ విగ్రహప్రతిష్ఠాపను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపీనాథ్, ముస్కు నర్సయ్య, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	32	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	70
జీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
జీర్నుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,100	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	59,108		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	నా సామిరంగ -1.35, 4.35, 10.45 గుంటూరుకారం - 7.40
స్క్రీన్-2	గుంటూరుకారం (తెలుగు) - 10.25, 4.20, 10.30 సైంధవ్ (తెలుగు) - 1.30, 7.30
స్క్రీన్-3	హనుమాన్(తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.35, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	హనుమాన్-9.40, 1.00, 4.20, 7.40, 11.00
స్క్రీన్-2	హనుమాన్((హిందీ)-12.00, 6.40, 10.00, గుంటూరుకారం - 3.20
స్క్రీన్-3	గుంటూరుకారం-11.40, 6.20, 9.40 హనుమాన్(హిందీ)-3.00
స్క్రీన్-4	నా సామిరంగ (తెలుగు)-12.40, 6.50, 10.00, సైంధవ్ - 3.50
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	నా సామిరంగ(తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	సైంధవ్(తెలుగు)

దరఖాస్తుల ఆహ్వానం

నవీపేట/రుద్రూర్ : నవీపేట, రుద్రూర్ మండలాల మోడల్ స్కూళ్లలో ప్రవేశాల కోసం ఫిబ్రవరి 22వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు నవీన్‌కుమార్, ఆలూరు నరేందర్ శనివారం తెలిపారు. ఆరో తరగతిలో పూర్తిసీట్లకు 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీ సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7న ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

స.హ. చట్టంపై అవగాహన

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమాచార హక్కు చట్టం- 2005 పై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ నిఖత్‌సుల్తానా అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథిగా రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రతి అంశంపై అవగాహన ఏర్పర్చుకొని పూర్తి సమాచారాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పీటర్, ఏఎస్సై శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు, సమాచార హక్కు చట్టం బోధన్, బాన్సువాడ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.